www.aksharadarbar.com
బుధవారం 03, ఏప్రిల్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :55 | సంపుటి :02 | పేజీలు : 05 | వెల : 05

కోల్డ్ దోపీడీ

- మార్కెట్ లో మిర్చికి ధర పడిపోవడంతో కోల్డ్ స్టోరేజ్ లకు డిమాండ్
- మిర్చి బస్తాల ఫీజు పెంచి సొమ్ము చేసుకుంటున్న నిర్వాహకులు
- ఒక బస్తా నిర్దేశిత ఫీజు రూ.160 కాగా రూ.250కి పైగా వసూలు
- రైతులు ముందుగా ఫీజు చెల్లించాకే బస్తాలు లోపలికి..
- కోల్డ్ స్టోరేజ్ లను గుప్పిట్లో పెట్టుకున్న ఖరీదుదారులు
- కొరవడిన పర్యవేక్షణ... జటిలమైన సమస్య

02

ప్రతికూల పరిస్థితులతో మిర్చి దిగుబడులు తగ్గడం.. మార్కెట్ లో పడిపోయిన ధరలు.. దీంతో ఒక్కసారిగా వరంగల్ కోల్డ్‌స్టోరేజీలకు డిమాండ్ పెరిగింది. ఇదే అదునుగా భావించిన కోల్డ్ స్టోరేజీల నిర్వాహకులు అమాంతం బస్తాల నిల్వ ఫీజులను పెంచేశారు. అది కూడా రైతుల నుంచి ముందుగానే వసూలు చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు స్టోరేజీలను తమ గుప్పిట్లో పెట్టుకున్న ఖరీదుదారులు ఇష్టారీతినా వసూళ్లకు పాల్పడుతున్నారు. వీటిపై అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో రైతులు దోపీడీకి గురవుతున్నారు. ఇక్కడి స్టోరేజీల చేతివాటంతో బలవుతున్న రైతులు గత్యంతరం లేక తమ మిర్చితో పాటు ఖమ్మం జిల్లా కోల్డ్ స్టోరేజీల బాటపడుతున్నారు. జటిలమైన తమ సమస్యను అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని కుమిలిపోతున్నారు.

– అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

కాంగ్రెస్ అభ్యర్థిని

గెలిపించాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

03

కాంగ్రెస్ నేతలకు కేటీఆర్

లీగల్ నోటీసులు

04

తాగు నీటి పర్యవేక్షణకు

ఐఏఎస్‌ల నియామకం

05

నామినేషన్ దాఖలుచేసిన

రాహుల్ గాంధీ

04



కెమికల్ పరిశ్రమలో పేలుడు

- ఐదుగురు దుర్మరణం
- మృతుల్లో మేనేజర్, నలుగురు కార్మికులు
- ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

02

సంగారెడ్డి జిల్లాలో బుధవారం సాయంత్రం ఘోర ప్రమాదం జరిగింది. హత్నూర మండలంలోని చందాపూర్ శివారులో గల ఎస్బీ ఆర్గానిక్ పరిశ్రమలో ఈ ఘటన చోటుచేసుకుంది. రియాక్టర్ పేలి మంటలు చెలరేగడం వల్ల ఐదుగురు మృతి చెందారు. మృతుల్లో పరిశ్రమ మేనేజర్, నలుగురు బీహార్ కార్మికులు ఉన్నట్లు తెలిసింది. ఈ ప్రమాదంలో పలువురు కార్మికులు గాయపడ్డారు. క్షతగాత్రులను సంగారెడ్డి, హైదరాబాద్ ఆస్పత్రులకు తరలించారు ప్రమాద సమయంలో ఈ పరిశ్రమలో సుమారు 60 మంది ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాదంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

– అక్షర దర్బార్, సంగారెడ్డి

'కోల్డ్' దోపిడీ..!

- మార్కెట్ లో మిర్చికి ధర పడిపోవడంతో కోల్డ్ స్టోరేజులకు డిమాండ్
- ఫీజు పెంచి సొమ్ము చేసుకుంటున్న కోల్డ్ స్టోరేజ్ ల నిర్వాహకులు
- ఒక బస్తా నిర్దేశిత ఫీజు రూ.160 కాగా రూ.250కి పైగా వసూలు
- రైతులు ముందుగా ఫీజు చెల్లించాకే స్టోరేజ్ ల్లోకి బస్తాలు
- కోల్డ్ స్టోరేజ్ లను గుప్పిట్లో పెట్టుకున్న ఖరీదుదారులు
- కొరవడిన పర్యవేక్షణ.. జటిలమైన సమస్య
- జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని కోరుతున్న మిర్చి రైతులు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి:

ప్రతికూల పరిస్థితుల వల్ల తగ్గిన మిర్చి దిగుబడులు... మార్కెట్ లో పడిపోయిన మిర్చి ధరలు... కోల్డ్ స్టోరేజీలకు పెరిగిన డిమాండ్... ఇదే అదనుగా మిర్చి బస్తాల నిలువ ఫీజు పెంచేసిన కోల్డ్ స్టోరేజ్ ల నిర్వాహకులు... పెంచిన ఫీజు కూడా రైతుల నుంచి ముందుగానే వసూలు... ఇది చాలదన్నట్లు కోల్డ్ స్టోరేజీలను తమ గుప్పిట్లో పెట్టుకున్న ఖరీదుదారులు... కోల్డ్ స్టోరేజీలపై కరువైన అధికారుల పర్యవేక్షణ... ప్రై'వేటు' వని కోల్డ్ స్టోరేజీల అదనపు వసూళ్లపై ప్రభుత్వ శాఖల ప్రేక్షకపాత్ర... విధి లేక తమ మిర్చితో ఖమ్మం జిల్లా కోల్డ్ స్టోరేజీల బాట పడుతున్న రైతులు... వరంగల్ లో దయనీయంగా తయారైన మిర్చి రైతుల పరిస్థితి ఇది. మార్కెట్ లో ధర పడిపోయిన దృష్ట్యా మిర్చిని అందుబాటులో ఉన్న కోల్డ్ స్టోరేజీల్లో నిలువ చేసుకునే అవకాశం లేకపోవడం, పైరవీల ద్వారా కోల్డ్ స్టోరేజీల నిర్వాహకులను ఆశ్రయిస్తే కోల్డ్ ఫీజు పెంచేసి నిలువునా దోచుకుంటుండటం, అదనపు ఫీజు ఇవ్వలేమంటే తమ వద్ద స్థలం ఖాళీ లేదనే సమాధానం వస్తుండటంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మిర్చి రైతులు ఖమ్మం జిల్లాలోని కోల్డ్ స్టోరేజ్ ల బాట పడుతున్నారు. ఆర్థికంగా తీవ్ర నష్టాలను చవి చూస్తున్నారు. జటిలమైన తమ సమస్యను అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని కుమిలిపోతున్నారు.

25 కోల్డ్ స్టోరేజీలు

వ్యవసాయ మార్కెట్లలో ఆసియాలోనే అతిపెద్ద రెండోదైన వరంగల్ ఎనుమాముల మార్కెట్ రాష్ట్రంలో మిర్చి క్రయవిక్రయాలు ఎక్కువగా జరిగే మార్కెట్లలో ఒకటి. ఈ నేపథ్యంలో ఇక్కడ గిట్టుబాటు ధర లభించని సమయంలో రైతులు తమ పంట ఉత్పత్తులను నిలువ చేసుకునే అవకాశం ఉండటం వల్ల ఈ మార్కెట్ పరిధిలో 25 కోల్డ్ స్టోరేజీల నిర్మాణం జరిగింది. వ్యవసాయానికి అనుబంధమైనవి కావడం వల్ల ప్రభుత్వం వీటి నిర్మాణానికి సబ్సిడీ ఇస్తుంది. ఫలితంగా గిట్టుబాటు ధర లభించని సమయంలో రైతులు వీటిలో నిలువ చేసుకోవడానికి కోల్డ్ స్టోరేజ్ ల నిర్వాహకులు తమ సహకారాన్ని పూర్తిస్థాయిలో అందించాల్సి ఉంది. ఈ 25 కోల్డ్ స్టోరేజీల కెపాసిటీ 27.05 లక్షల బస్తాలు. అంటే 1,21,725 మెట్రిక్ టన్నులు. కొన్నేళ్ల నుంచి ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ లో ధర గిట్టుబాటు కాని సమయంలో మిర్చి రైతులు అమ్మకుండా తమ నిల్వలను ఈ కోల్డ్ స్టోరేజ్ లకు తరలిస్తున్నారు. మార్కెట్ లో ధర పెరిగిన సమయంలో ఈ కోల్డ్ స్టోరేజ్ ల నుంచి బయటకు తీసి ఎనుమాముల మార్కెట్ లో విక్రయిస్తున్నారు.

బస్తా ఫీజు 250కి పైగా వసూలు

కోల్డ్ స్టోరేజీల్లో రైతులు నిలువ చేసుకునే పంట ఉత్పత్తులకు ఫీజుపై కోల్డ్ స్టోరేజీల నిర్వాహకులు ప్రభుత్వం నుంచి అనుమతి పొందారు. ప్రస్తుతం ఇక్కడ కోల్డ్ స్టోరేజ్ లో రైతులు నిల్వచేసే మిర్చి బస్తాలకు ఒక్కో బస్తాకు నిర్దేశిత ఫీజు రూ.160. ఇన్సూరెన్స్ కింద రూ8. అంటే ఒక్కో బస్తాకు రైతులు రూ.168 చెల్లించాలి ఉంది. మార్చి లేదా ఏప్రిల్ నెలలో కోల్డ్ స్టోరేజ్ లో తమ మిర్చి బస్తాలను నిలువ చేసే రైతులు డిసెంబర్ నెలాఖరు వరకు ఈ లెక్కన ఫీజు చెల్లిస్తే సరిపోతుంది. అయితే ప్రస్తుతం మార్కెట్లో మిర్చికి ధర పడిపోవడం వల్ల రైతులు అమ్మ లేక కోల్డ్ స్టోరేజీలకు తరలిస్తున్నారు. ఉదాహరణకు తేజరకం మిర్చికి గత ఏడాది క్వింటాల్ కు రూ.25 వేలకు పైగా ధర లభిస్తే ప్రస్తుతం ఆ ధర రూ.10 వేలకు పడిపోయింది. దీంతో మిర్చి రైతులు ఎక్కువగా కోల్డ్ స్టోరేజీలో నిల్వ చేయడానికి నిర్ణయం తీసుకుంటున్నారు. ఇదే అదనుగా కోల్డ్ స్టోరేజ్ ల నిర్వాహకులు బస్తా ఫీజు పెంచేశారు. డిమాండ్ ఉండటం వల్ల బస్తాల నిల్వకు స్థలం ఖాళీ లేదని చెపుతూ అదనపు ఫీజు చెల్లించడానికి ముందుకు వచ్చిన రైతులకు మాత్రమే నిలువ చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. తమ ఏజెంట్ల ద్వారా ఈ దందా సాగిస్తున్నారు. దీంతో రైతులు తమకు పరిచయం కలిగిన కొందరు అడ్తిదారులు, ఇతర వ్యాపారుల పైరవీతో అదనపు ఫీజు రూ.250కి పైగా చెల్లిస్తూ ఇక్కడ కోల్డ్ స్టోరేజీలో నిల్వ చేస్తున్నారు. కొన్ని కోల్డ్ స్టోరేజీల నిర్వాహకులు ఒక్కో బస్తాకు ఫీజు రూ.300 కూడా వసూలు చేస్తున్నట్లు తెలిసింది. మిర్చి అమ్మే సమయంలో రైతుల నుంచి ఫీజు వసూలు చేయాల్సిన కోల్డ్ స్టోరేజీల నిర్వాహకులు పెంచిన ఫీజులను సైతం ముందుగా తీసుకున్న తర్వాతే ఓకే అంటున్నారు. అదనపు ఫీజు ఇవ్వలేమనే రైతుల మిర్చి బస్తాలను కోల్డ్ స్టోరేజ్ ల నిర్వాహకులు అనుమతించడం లేదు. దీంతో సరిహద్దులో ఉన్న ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంలోని కోల్డ్ స్టోరేజ్ లకు ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులు తమ మిర్చి బస్తాలను తరలిస్తున్నారు. అక్కడ కోల్డ్ స్టోరేజీల్లో ఫీజు బస్తాకు రూ.142 మాత్రమే ఉండటం గమనార్హం. కాకపోతే రవాణా ఖర్చులు అదనంగా పడుతున్నాయని మిర్చి రైతులు వాపోతున్నారు.

ఖరీదు దారుల గుప్పిట్లో...

వరంగల్ ప్రాంతంలోని కోల్డ్ స్టోరేజీలు ఎక్కువగా ఖరీదారుల గుప్పిట్లో ఉన్నట్లు సమాచారం. ఎనుమాముల మార్కెట్లో రైతుల నుంచి కొనుగోలు చేసే మిర్చిని నిలువ చేసుకోవడానికి ఖరీదారులు కొందరు కోల్డ్ స్టోరేజీలను ముందుగానే తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు తెలుస్తుంది. దీంతో రైతులు నేరుగా కోల్డ్ స్టోరేజ్ లకు తమ మిర్చి బస్తాలను పంపించి వీటిలో నిలువ చేయలేని పరిస్థితి నెలకొంది. కోల్డ్ స్టోరేజీల్లో ఖాళీ ఉన్నప్పటికీ వీటి నిర్వాహకులు ఖాళీ లేదని రైతులకు సమాధానం ఇస్తున్నారు. ఖాళీ అనేది ఖరీదుదారులు రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసిన మిర్చిని నిలువ చేసుకోవడానికే ఆ ఖాళీ స్థలంలో కోల్డ్ స్టోరేజీల నిర్వాహకులు తమ మిర్చి బస్తాలను నిలువ చేసుకోవడం లేదని, అదనపు ఫీజు గుంజుతున్నారని మిర్చి రైతులు మార్కెటింగ్ శాఖ అధికారులకు దృష్టికి తెచ్చినా ఫలితం లేకుండా పోతుంది. ప్రైవేటువి కావడం వల్ల కోల్డ్ స్టోరేజీలపై తాము ఎలాంటి చర్యలు తీసుకోలేమని అధికారులు చేతులెత్తేస్తున్నారు. ఇప్పటికీ 25 కోల్డ్ స్టోరేజీల్లో లక్షకుపైగా బస్తాలను నిలువ చేయడానికి ఖాళీ స్థలం ఉందని అధికారులు చెబుతున్నా రైతులకు మాత్రం నో అనే సమాధానమే ఎదురవుతుంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ దృష్టిసారించి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

జనగామ ఏసీపీగా అంకిత్

అక్షర దర్బార్, జనగామ : వరంగల్ కమిషనరేట్ పరిధిలోని జనగామ ఏసీపీగా 2020 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన అంకిత్ కుమార్ ను ప్రభుత్వం నియమించింది. గ్రేహౌండ్స్ లో పనిచేస్తున్న ఆయనను వరంగల్ కమిషనరేట్ కు బదిలీ చేయగా జనగామ ఏసీపీగా నియమితులైనారు.

కెమికల్ పరిశ్రమలో పేలుడు

- ఐదుగురు దుర్మరణం
- మృతుల్లో మేనేజర్, నలుగురు కార్మికులు
- ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

అక్షర దర్బార్, సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లాలో బుధవారం సాయంత్రం ఘోర ప్రమాదం జరిగింది. హత్నూర మండలంలోని చందాపూర్ శివారులో గల ఎస్బీ ఆర్గానిక్ పరిశ్రమలో ఈ ఘటన చోటుచేసుకుంది. రియాక్టర్ పేలి మంటలు చెలరేగడం వల్ల ఐదుగురు మృతి చెందారు. మృతుల్లో పరిశ్రమ మేనేజర్, నలుగురు బీహార్ కార్మికులు ఉన్నట్లు తెలిసింది. ఈ ప్రమాదంలో పలువురు కార్మికులు గాయపడ్డారు. క్షతగాత్రులను సంగారెడ్డి, హైదరాబాద్ ఆస్పత్రులకు తరలించారు ప్రమాద సమయంలో ఈ పరిశ్రమలో సుమారు 60 మంది ఉన్నట్లు సమాచారం. ఘటన జరిగిన స్థలంలో సుమారు 15 మంది ఆ సమయంలో పని చేస్తున్నట్లు తెలిసింది. సమాచారం అందగానే రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఎస్బీ ఆర్గానిక్ పరిశ్రమ వద్దకు చేరుకొని ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, బీజేపీ వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి రఘునందన్ రావు తదితరులు కూడా ఘటన స్థలాన్ని సందర్శించారు. ఈ ప్రమాదంపై, ఐదుగురు మృతి చెందటం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే ఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాలని ఫైర్ సర్వీసెస్ డిజి నాగిరెడ్డిని ఆదేశించారు. బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఎస్పీని ఆదేశించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

సైబర్ నేరాలను నియంత్రించాలి

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : పెరిగిపోతున్న సాంకేతికతకు తగ్గట్టుగానే పెరుగుతున్న సైబర్ నేరాలను నియంత్రించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నూతనంగా సైబర్ క్రైమ్ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సుభాష్ బాబు బుధవారం ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. సైబర్ క్రైమ్ బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ లో సైబర్ సెక్యూరిటీ ప్రతినిధిని కేటాయించామని, బాధితులు 1930కి కాల్ చేయడం గానీ, ఎన్సీఆర్పీ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఇన్ స్పెక్టర్లు వసంత్ కుమార్, రామకృష్ణ, సైబర్ సెల్ కో– ఆర్డినేటర్ స్వామి గౌడ్ పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న పుట్టమధు

నూతన వధూవరులను ఆశీర్వదించిన పుట్ట మధు

అక్షర దర్బార్, మల్హర్ : మండలంలోని తాడిచెర్ల గ్రామానికి చెందిన కౌటం స్వరూప–మల్లయ్య కుమార్తె శిరీష–సంతోష్ కుమార్ వివాహ వేడుకలకు పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఎంపీటీసీ రావుల కల్పన, మొగిలి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అన్నంనేని మధు, మాజీ సర్పంచ్ బూడిద మల్లేష్, నాయకులు మేడగాని సాంబయ్య, రమేష్, శ్రీను, మల్లేష్ తదితరులు ఉన్నారు.

చల్లాకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన సనత్ కుమార్

అక్షర దర్బార్, పరకాల : పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పెళ్లిరోజు సందర్భంగా పరకాల మండల యూత్ అధ్యక్షుడు శాతరాశి సనత్ కుమార్ పటేల్ బుధవారం చల్లా దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.



కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. బుధవారం భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి రూరల్, పట్టణ ముఖ్య కార్యకర్తలతో వేర్వేరుగా సమావేశాలను భూపాలపల్లి రూరల్, పట్టణ అధ్యక్షులు సుంకరి రామ చంద్రయ్య, ఇస్లావత్ దేవన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

దుగ్గొండి ఏపీఎం గుజ్జుల రాజకుమార్

అక్షర దర్బార్, దుగ్గొండి : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని దుగ్గొండి ఏపీఎం గుజ్జుల రాజ్ కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని లక్ష్మిపురం , ముద్దునూరు గ్రామాల్లో దుగ్గొండి గ్రామైక్య సంఘం అధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్డీఏ ఐకేపీ ఏపీఎం గుజ్జుల రాజ్ కుమార్ ప్రాంభించారు. కార్యక్రమంలో వీవో అధ్యక్షురాలు రాణి, పంచాయతీ సెక్రెటరీ కొండల్ రెడ్డి, సీసీ సంధ్యారాణి, ప్రశాంతి మండల సమైక్య అధ్యక్షురాలు అన్నారపు లలిత, సీసీ బాబు, వీవోఏ రమ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

అక్షర దర్బార్, దుగ్గొండి : నర్సంపేట పట్టణంలోని సిటిజన్ క్లబ్ హాల్లో జరిగిన బిజెపి నియోజకవర్గ స్థాయి సమావేశంలో మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బుస్సాని రమేష్, లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఎడ్ల శశిధర్ రెడ్డి చేరికల కమిటీ చైర్మన్ నర్సంపేట నియోజకవర్గ నాయకుడు డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గరికపాటి మోహన్ రావు, మార్తినేని ధర్మారావు, జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, సత్యపాల్ రెడ్డి, నర్సంపేట అసెంబ్లీ నియోజవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహా రాములు, కంభంపాటి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు

బీజేపీలో చేరిన నాయకులకు కండువా కప్పుతున్న గంటా రవి

అవగాహన కల్పిస్తున్న ఏపీవో హరీష్

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి: ఏపీవో హరీష్

అక్షర దర్బార్, మల్హర్ : ఉపాధిహామీ పథకాన్ని జాబ్ కార్డున్న ప్రతి ఒక్కరూ సద్వినియొగం చేసుకోవాలని ఏపీవో గిరి హరీష్ సూచించారు. బుధవారం మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ పరిధిలో చెరువు పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. కూలీలకు ఉపాధి వేతనం రూ.272 నుంచి రూ.300 వరకు పెరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమానికి సకాలంలో చేరుకోవాలి

భూపాపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ విధులు నిర్వహించనున్న పీవోలు, ఏపీవోలకు ఈనెల 4, 6 తేదీల్లో నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమానికి సకాలంలో చేరుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో శిక్షణ కార్యక్రమంపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీవో, ఏపీవోలకు ఏప్రిల్ 4 ,6 తేదీల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూల్ రూపొందించినట్లు తెలిపారు. విధులు కేటాయించిన సిబ్బంది అందరూ శిక్షణకు హాజరయ్యేలా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మాంటిసోరి హై స్కూల్ లో శిక్షణా కేంద్రాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమాలకు గైర్హాజరైతే ఎన్నికల సంఘం నిబంధనల మేరకు క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో సిబ్బంది మేనేజ్మెంట్ నోడల్ అధికారులు శామ్యూల్, అవినాష్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నారాయణ రావు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

మెదక్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- మెదక్ సీటు మనకు ప్రతిష్టాత్మకం..
- ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం వహించిన స్థానం ఇది
- పార్టీకి పూర్వవైభవం తీసుకుని వద్దాం..
- సీటును కాంగ్రెస్ ఖాతాలో వేద్దాం..
- సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అక్షర దర్బార్, హైదరాబాద్ : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పార్టీ అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జీలు, శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, ఎమ్మెల్యే రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతో పాటు మెదక్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జీలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మహానేత ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం వహించిన ఈ స్థానం మనకు ప్రతిష్టాత్మకమని, ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చి గెలిపించాలని సూచించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని, బీజేపీ పరిస్థితి అంతంతమాత్రంగానే ఉందని ఇదే అదనుగా నాయకత్వమంతా కలిసికట్టుగా పనిచేసి మెదక్ సీటును కాంగ్రెస్ ఖాతాలో వేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల అమలుతో ప్రజలలో పార్టీ పట్ల సానుభూతి పెరిగిందని, ప్రచారంలో మన పథకాలే ప్రచార అస్త్రాలుగా వినియోగించుకొని విజయం సాధించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మెదక్ పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జీలు ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలను చైతన్యవంతం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, పఠాన్ చెరు, నర్సాపూర్, దుబ్బాక, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జీలు కాటా శ్రీనివాస్ గౌడ్, రాజిరెడ్డి, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, పూజాల హరికృష్ణ, నాయకులు ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్‌ను అభివృద్ధి చేసి చూపిస్తాం..

మంత్రి కొండా సురేఖ
కరీమాబాద్ బొడ్రాయి వేడుకలకు హాజరు

పూజల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో వరంగల్ ను ప్రగతి పథంలో నడిపిస్తామని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేసి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేతల ప్రభుత్వంగా నిరూపించుకున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. వరంగల్ కరీమాబాద్ లో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవానికి మంత్రి హాజరయ్యారు. బొడ్రాయిలకు నిర్వహించిన అభిషేక కార్యక్రమంలో మంత్రి పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం స్వల్ప కాలంలోనే ఐ దు గ్యారంటీలను అమలు చేసి ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధత చాటుకున్నదని అ న్నారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఉజ్వలంగా ఎదుగుతుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

పాఠశాలల్లో డీపీఎం సందర్శన

మౌలిక సదుపాయాలు పరిశీలిస్తున్న డీపీఎం

అక్షర దర్బార్, ఖానాపూర్: పాఠశాలలో మౌళిక సదుపాయాలు మెరుగు పరిచే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను రూపొందించిన విషయం విధితమే. ఈ క్రమంలో ప్రభుత్వం విద్యా సంస్థల్లో అత్యవసరంగా చేపట్టాల్సిన పనులను గుర్తించాల్సిందిగా కలెక్టర్లను ఆదేశించింది. ఈ క్రమంలో వరంగల్ డీఆర్డీవో నుండి డీపీఎం సరిత బుధవారం ఖానాపూర్ మండలాన్ని సందర్శించారు. ఖానాపూర్ మండల సమాఖ్య ఏపీఎం సుధాకర్ తో కలిసి మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలను సందర్శించారు. పాఠశాలల్లో అత్యవసరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ఐడెంటిఫై చేశారు. మండలంలోని ధర్మారావుపేట, మంగళవారిపేట, రాగంపేట పాఠశాలల్లో వర్క్ వివరాలను తెలుసుకున్నారు. ఆమె వెంట ఎంఆర్పీ ఉద్యోగి వీరమల్ల శశిధర్, హెచ్ఎంలు భీరయ్య, భిక్షపతి, ఉపాధ్యాయుడు కొర్ర రమేష్ ఉన్నారు.

అనుమతి లేని వాటర్ ప్లాంట్లకు పెనాల్టీ

పరిశీలిస్తున్న బల్దియా సిబ్బంది

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా నగరంలో నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్లపై బల్దియా అధికారులు కొరఢా ఝులిపించారు. బుధవారం బల్దియా పరిధిలోని సుమారు 50 వాటర్ ప్లాంట్లలో ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. అనుమతి లేకుండా వ్యాపారం నిర్వహిస్తూ, నీటి స్వచ్ఛత ప్రమాణాలు పాటించని ప్లాంట్లకు నోటీసులు జారీ చేసినట్లు ముఖ్య ఆరోగ్యాధికారి తెలిపారు. గోకుల్ నగర్, ఇందిరానగర్, గోపాల్పూర్ ప్రాంతాల్లోని నాలుగు వాటర్ ప్లాంట్ల నిర్వాహకులకు రూ.80వేల జరిమానా విధించారు. తనిఖీల్లో శానిటరీ ఇన్స్పెక్టర్లు అనిల్, గోల్కొండ శ్రీను, జవాన్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతలకు కేటీఆర్ లీగల్ నోటీసులు

అక్షర దర్బార్, హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సంబంధం లేని విషయాల్లో తన పేరును ప్రస్తావిస్తూ, అవాస్తవాలతో కూడిన ఆరోపణలు చేస్తున్నారని పలువురు కాంగ్రెస్ నేతలు, టీవీ ఛానళ్లకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు. వారం రోజుల్లో క్షమాపణ చెప్పాలని, లేదంటే పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కేకే మహేందర్ రెడ్డికి ఆయన లీగల్ నోటీసులు పంపారు. తన ప్రతిష్టకు భంగం కలిగించేలా మాట్లాడుతున్న వీరిపై న్యాయపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ముగ్గురు నేతలు ఎలాంటి ఆధారాలు లేకుండా తన పేరును ప్రస్తావిస్తూ, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ దుయ్యబట్టారు. కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానళ్లకు నోటీసులు పంపించిన కేటీఆర్ మరోమారు పంపించారు. సంబంధం లేని అంశంలో తన పేరును, తమ పార్టీ పేరును ప్రస్తావిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కేటీఆర్ హెచ్చరించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి అయినా సరే వదిలిపెట్టేది లేదని తేల్చిచెప్పారు. గతంలో కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేస్తోందని, అప్పటి తెలంగాణ కాంగ్రెస్ మంత్రులు ఆరోపించారని కేటీఆర్ గుర్తుచేశారు. 2004 నుంచి ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. తన ఫోన్ నిఘాలో ఉందని ఆపిల్ సంస్థ 2022 లో మెసేజ్ కూడా పంపిందని చెప్పారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి : సీపీఎం

మాట్లాడుతున్న సూడి కృష్ణారెడ్డి

నర్సంపేట, అక్షర దర్బార్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మత రాజకీయాలు చేస్తున్న బీజేపీని ఓడించాలని సూడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. పురపాలక పరిధిలోని కాకతీయ నగర్ లో పేదలు ఇల్లు నిర్మించుకుని మూడేళ్లు పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవ సభను సీపీఎం పట్టణ కార్యదర్శి హనుమకొండ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం, మత విద్వేషాలను రెచ్చగొట్టడం, రైతు వ్యతిరేక చట్టాలు ప్రవేశపెట్టడం, నిరుద్యోగ సమస్యను పట్టించుకోకపోవడం తదితర విషయాలపై ప్రజలకు వివరించి, ఈ ఎన్నికల్లో బీజేపీకి గట్టి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రంగయ్య,బాబు, కుమారస్వామి, సాంబశివ, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలుచేసిన రాహుల్ గాంధీ

అక్షర దర్బార్, హైదరాబాద్ః కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. వాయినాడ్ నియోజకవర్గం నుంచి ఆయన బరిలో నిలిచారు. 2019లోనూ ఈ స్థానం నుంచే ఆయన గెలుపొందారు. నామినేషన్ కు ముందు రాహుల్ భారీ రోడ్డు షో నిర్వహించారు.

తాగు నీటి పర్యవేక్షణకు
ఐఏఎస్‌ల నియామకం

అక్షర దర్బార్, హైదరాబాద్ : వేసవి కాలం దృష్ట్యా తాగు నీటి సమస్య తలెత్తకుండా పర్యవేక్షించడానికి అన్ని జిల్లాల్లో ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. ఐఏఎస్ లకు ఈ పర్యవేక్షణ బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలకు వ్యవసాయ శాఖ సంచాలకులుగా ఉన్న బి.గోపిని నియమించారు. ఈ ఏడాది జూలై వరకు వీరి పర్యవేక్షణ కొనసాగుతుంది.

రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డికి సన్మానం

అక్షర దర్బార్, మల్లూర్ : డీసీసీ అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా ఆన్ సానుపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఎంపీటీసీ భూక్య స్వప్న రఘు, బూత్ కమిటీ అధ్యక్షులు నానుమల కుమార్, మాజీ వార్డ్ నెంబర్ ఆకునూరి రవీందర్ పాల్గొన్నారు

ప్రకాష్ రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రతీ పాఠశాలను మోడల్ గా తీర్చిదిద్దాలి

కలెక్టర్ సిక్తా పట్నాయక్

అక్షర దర్బార్, హనుమకొండ: ప్రతి మండలంలో పాఠశాలలను మోడల్ స్కూల్స్ గా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు-ఆరోగ్య ఉప కేంద్రాలు, గ్రామాల్లో తాగునీటి సరఫరా కి సంబంధించిన యాక్షన్ ప్లాన్, ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన, పోలింగ్ కేంద్రాల్లో కనీస సదుపాయాల కల్పనపై జిల్లాలోని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంఈవోలు, ఇంజనీరింగ్ అధికారులు, పలు మహిళా సమైక్య అధ్యక్షులతో సమీక్ష సమావేశం బుధవారం సాయంత్రం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనకు చర్యలు చేపట్టాలని సూచించారు. బాలికల కోసం టాయిలెట్ల నిర్మాణం, మరమ్మతు పనులను పూర్తి చేయాలన్నారు. మహిళా సమాఖ్య గ్రూప్ అధ్యక్షులు పాఠశాలలను పరిశీలించి వాటికి కావాల్సిన పనులను మొదలుపెట్టాలన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

మోడీ నియంత్రుత్వాన్ని అడ్డుకుందాం..

- వరంగల్ లో కడియం కావ్యకు మద్దతు ఇవ్వండి
- సీపీఐ నాయకులను కోరిన రేవూరి ప్రకాష్ రెడ్డి, కడియం శ్రీహరి

అక్షర దర్బార్, హనుమకొండ : దేశంలో రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ.. ప్రశ్నించే గొంతులను అణిచివేస్తూ నియంతృత్వ పాలనను కొనసాగిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జీ, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో కలిసి హనుమకొండ బాల సముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయానికి వెళ్ళి ఇండియా కూటమిలో ఉన్న సీపీఐ మద్దతు కోరారు. సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులను కలిశారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశ ఆర్థిక వనరులను కార్పొరేట్, పెట్టు బడి దారులకు దోచి పెట్టడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. హిందుత్వవాదం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. తమ మాట వినని వారిపై సీబీఐ, ఈడీ, ఐటీ లాంటి సంస్థలను ప్రయోగిస్తూ ప్రశ్నించే గొంతులు లేకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు. దళితులు, మైనారిటీ వర్గాలపై దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. తన వర్గ ప్రయోజనాల కోసం మంద క్రిష్ణ పోరాడకుండా బీజేపీకి ఏజెంట్ గా మారి మాదిగలకు ద్రోహం చేయాలని చూస్తున్నాడని విమర్శించారు. దళితులు, మైనార్టీలపై దాడులు చేసే బీజేపీకి వంతపాడుతూ మత తత్వవాదాన్ని పెంచుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ బీజేపీకి పరోక్షంగా మద్దతు తెలుపుతూ కడియంను విమర్శిస్తున్నారని అన్నారు

పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తాం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

పార్టీ ఆదేశాల మేరకు ముందుకు సాగుతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పార్టీ కార్యాలయానికి వచ్చిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో చెప్పారు. బీజేపీ పాలనలో గడిచిన పదేళ్లలో పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయన్నారు. తమ ప్రధాన లక్ష్యం బీజేపీ ఓటమేనని, బీజేపీకి వంత పాడుతున్న బీఆర్ఎస్ ను కూడా పార్లమెంటు ఎన్నికలలో ఓడిస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.విజయ సారథి, ఎన్.జ్యోతి, మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కార్యదర్శులు కర్రె భిక్షపతి, మేకల రవి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, నాయకులు పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, షేక్ బాష మియా, సుగుణమ్మ, తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, బీఆర్ లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలను అణగదొక్కుతున్న కడియం

- మంద కృష్ణ మాదిగ

అక్షర దర్బార్, హనుమకొండ : రాజకీయంగా మాదిగ సామాజిక వర్గం నాయకులు ఎదుగుతుంటే కడియం శ్రీహరి కుట్రలు కుతంత్రాలు చేసి అణగదొక్కుతున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ నిప్పులు చెరిగారు. బాలసముద్రం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. టీడీపీ నుంచి ప్రారంభమైన రాజకీయ ప్రస్థానం డిప్యూటీ సీఎం స్థాయి వరకు ఎదిగినా కడియం శ్రీహరి మాదిగ జాతి కోసం ఏమీ చేయలేదని విమర్శించారు. పక్కవారు వృద్ధిలోకి వస్తుంటే ఓర్వలేని గుణం శ్రీహరిది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చేతిలో బీఆర్ఎస్ ఎంపీగా తన కూతురు ఓడిపోతే పరువు పోతుందని తండ్రి కూతుర్లు కాంగ్రెస్ లో చేరారని విమర్శించారు. టీడీపీలో ఉన్నప్పుడు మోత్కుపల్లిని అణగదొక్కాడని ఆరోపించారు. కాంగ్రెస్ లో చేరి సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ ఎదగకుండా చేశాడని ధ్వజమెత్తారు. తాటికొండ రాజయ్యపై లేని పోని చాడీలు చెప్పి బీఆర్ఎస్ లో అసెంబ్లీ టికెట్ రాకుండా చేసిన ఘనుడు కడియమే అన్నారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి తాజాగా కాంగ్రెస్ లో చేరిన శ్రీహరి ఇప్పుడు స్టేషన్ ఘనపూర్ లో ఇందిర రాజకీయ జీవితానికి అడ్డపడుతున్నాడని ధ్వజమెత్తారు. ప్రజలే ఓటు ద్వారా బుద్ధి చెప్తారన్నారు.

పగలే.. వెన్నెలా..!

- తాడిచెర్లలో పగటిపూట వెలుగుతున్న వీధి దీపాలు
- పట్టించుకోని అధికారులు

అక్షర దర్బార్, మల్హర్ : కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కార్ విద్యుత్ ప్రణాళికలపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులకు సూచిస్తున్నప్పటికీ అధికారులు మాత్రం ప్రభుత్వ సూచనలు పట్టిపట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. దీనికి నిదర్శనం మండల కేంద్రమైన తాడిచెర్ల మేజర్ గ్రామ పంచాయతీలో పగటిపూట వీధి దీపాలు వెలుగుతూనే ఉన్నాయి. ఆన్ ఆఫ్ పెట్టాల్సిన అధికారులు నిబంధనలను పాటించకపోవడంతో భారం పేద ప్రజల మీద పడనుంది. అంతా తెలిసి పట్టినట్టుగా వ్యవహరిస్తున్న అధికారులపై జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని తాడిచెర్ల గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలో ప్రతి వీధికి ఆన్ ఆఫ్ స్విచ్చులు పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

కాంగ్రెస్ కోఆర్డినేటర్ల నియామకం..

అక్షర దర్బార్, హైదరాబాద్ : లోకసభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నది. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు కోఆర్డినేటర్లను నియమించింది. ఈ మేరకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. అన్ని నియోజకవర్గాలకు ఒక్కో కోఆర్డినేటర్ నియమించగా పినపాకలో ముగ్గురిని, డోర్నకల్, భద్రాచలం, ఖమ్మం నియోజకవర్గాల్లో మాత్రం ఇద్దరి చొప్పున నియమించారు. డోర్నకల్ కు గంటా సంజీవ్ రెడ్డి, జూలకంటి సీతారాం రెడ్డిలు నియమితులైనారు. మహబూబాబాద్ సమన్వయ కర్తగా పీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ నియమితులయ్యారు. జనగామకు ఎం.భవాని రెడ్డి, స్టేషన్ ఘనపూర్ పింగిళి వెంకట్ రెడ్డి, పాలకుర్తి పాలడుగు పద్మ, పరకాల బి.అశోక్ రెడ్డి, నర్సంపేట డాక్టర్ పులి అనిల్ కుమార్, వరంగల్ పశ్చిమ అరోహి సంగీత, వరంగల్ తూర్పు జె.కమలాకర్ రెడ్డి, వర్ధన్నపేట కుందూరు వెంకట్ రెడ్డి, భూపాలపల్లి మార్కం విజయ్ కుమార్, ములుగుకు కూచన రవళి రెడ్డికి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.